లగచర్లలో భూసర్వే వాయిదా

దుద్యాల, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని లగచర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించాలనకున్న భూసర్వే వాయిదా వేసినట్లు తహసీల్దార్ కిషన్ నాయక్ తెలిపారు. భూసేకరణ అధికారి అందుబాటులో లేకపోవడం, ఇతర కారణాలతో సర్వేను వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలో సర్వే తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు ట్యాంకర్లను సిద్ధంగా ఉంచి, నీటి అవసరాన్ని తీర్చాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పైపులైన్లు, బోర్ల పనితీరును పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీవో జయసుధ, డీఎంహెచ్‌వో వెంకటరమణ, మిషన్ భగీరథ అధికారి చల్మారెడ్డి, ఎంపీడీవోలు, వికారాబాద్, తాండూరు, పరిగి కొడంగల్ మునిసిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

తెలంగాణ ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేశ్


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న విద్యార్థులు ఇంగ్లీష్ బాషపై పట్టు సాధించాలనే లక్ష్యంతో ఒలింపియాడ్, ప్రసంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేశ్ పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్), ఎస్‌సీఈఆర్‌టీ, భారతి ఫౌండేషన్ సంయుక్తంగా రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. 33 జిల్లాల నుంచి జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలకు చెందిన 260 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ ఇంగ్లీష్‌పై పట్టు సాధించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేలు, 2వ స్థానం రూ.3 వేలు, మూడో స్థానం రూ.2 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎల్టా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డీఈవో సత్యనారాయణ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ శ్రీనివాస్‌రావు, శ్రీనివాసులు, పూల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, రవికుమార్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మొగిలిగిద్ద సభకు హాజరైన ప్రజలు, (ఇన్‌సెట్‌లో) అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

150 ఏళ్ల సంబురం

వైభవంగా మొగిలిగిద్ద పాఠశాల వార్షికోత్సవం

హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

- స్కూల్, గ్రామాభివృద్ధికి రూ.16కోట్ల నిధులు మంజూరు
- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఆదేశాలు
- పాలమూరు బిడ్డగా పాల్గొనడం గౌరవమన్న సీఎం
- విద్యార్థులను భావితరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచన


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్, ప్రొ.కోదండరాం

(ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, షాద్‌నగర్) : ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 వసంతోత్సవం శుక్రవారం సంబురంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి పాఠశాల ఆవరణలోకి రాగానే ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్దన్‌రెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన సరస్వతీ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మొగిలిగిద్ద పాఠశాల గొప్పతనాన్ని వివరించారు. తాను ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పాఠశాల సమస్యలపై ప్రొఫెసర్ హరగోపాల్ గ్రామస్తులతో కలిసి వచ్చి వివరించగానే కలెక్టర్ నారాయణరెడ్డిని పంపించి కావాల్సిన

- మిగతా 5వ పేజీలో..

పేదలకు భవిష్యత్తునిచ్చిన పాఠశాల ఇది



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పేదలందరికీ నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతోనే సీఎం రేవంత్‌రెడ్డి మొగిలిగిద్ద పాఠశాలకు వచ్చారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ పాఠశాలను సందర్శించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వచ్చానని వివరించారు. గ్రామానికి చెందిన ప్రొఫెసర్ హరగోపాల్ కోరిక మేరకు సీఎం గ్రామానికి వచ్చి, పాఠశాలను అభివృద్ధి పర్చడానికి హామీలు ఇవ్వడం, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నాంది పలికినట్లయిందన్నారు.

ఎంతో మంది మేధావులు

ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు హైదరాబాద్ రాష్ట్ర తొలి సీఎం బూర్గుల రామకృష్ణారావు, ఆనాటి సీఎం మర్రి చెన్నారెడ్డి, గవర్నర్ సత్యనారాయణరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాసరావు లాంటి ఎంతో మంది మేధావులు ఉండటం విశేషం. దేశ భవిష్యత్ తరగతి గదుల నుంచే ప్రారంభమవుతుందన్న విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. పాలమూరు బిడ్డగా ఈ వేడుకలో పాల్గొనడం నాకు గొప్ప గౌరవం.

-సీఎం రేవంత్‌రెడ్డి

సైడ్‌లైట్స్



- సాయంత్రం 4.44 నిమిషాలకు సీఎం రేవంత్ మొగిలిగిద్ద హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు.
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి సీఎంకు స్వాగతం పలికారు.
- 4.50 గంటలకు రోడ్డు మార్గాన మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలకు చేరుకున్నారు.
- పాఠశాలలో 20 నిమిషాలు ఉన్నారు.
- అక్కడ నుంచి రోడ్డు మార్గాన సభాస్థలికి చేరుకున్నారు.
- 20 నిమిషాల పాటు బహిరంగ సభలో ప్రసంగించారు.
- 6.06 నిమిషాలకు సీఎం హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు వెళ్లిపోయారు.
- బహిరంగ సభకు దాదాపు 15వేల మంది హాజరయ్యారు.
- సీఎం సభ ఏర్పాట్లను కలెక్టర్ నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ ప్రతీమాసింగ్ పర్యవేక్షించారు.
- సైబరాబాద్ కమిషనర్ అవినాశ్‌మహంతి పర్యవేక్షణలో డీసీపీ రాజేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.
- సభలో బిత్తిరి సత్తి డూప్ ఆకర్షణగా నిలిచాడు. రామచంద్రపురం గ్రామానికి చెందిన మహ్మద్ యూసుఫ్ బిత్తిరి సత్తి అవతారంలో ఐస్‌క్రీమ్‌లు అమ్మాడు.
- మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ఒకేచోటకు చేరి గత స్మృతులను నెమరువేసుకున్నారు.


హెల్మెట్ ధరించి బుల్లెట్ నడిపిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పక్కన కలెక్టర్ ప్రతీక్‌జైన్

నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలుతీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పిలుపునిచ్చారు. అలాగే వాహనాలు నడిపేవారి నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించిన బైక్ ర్యాలీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రోడ్లు ఎంత వెడల్పు చేసినా డ్రైవింగ్‌లో క్రమ శిక్షణ లేకపోతే ప్రమాదాలు, ట్రాఫిక్‌జాం వంటివి సంభవిస్తాయన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎప్పుడూ ప్రమాదమేనని గుర్తు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇటీవల సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో యాక్సిడెంట్లు బాగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన

- మిగతా 6వ పేజీలో..

గద్దర్ అనేది పేరు కాదు కెరటం


నివాళులర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

గద్దర్ అనేది ఒక పేరు కాదని ఒక కెరటమని, అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారథి, భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన గద్దర్ జయంతి కార్యక్రమంలో ఆయనతో పాటు కలెక్టర్, ఎస్పీ గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్పీకర్ మాట్లాడుతూ గద్దర్‌తో రాజకీయ నాయకులకు సిద్ధాంతాల మీద విభేదాలు ఉండవచ్చని కానీ బడుగు, బలహీన వర్గాల న్యాయం కోసం పోరాడిన బాట మాత్రం అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, సుధాకర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డుపై నిలిచిన భారీ వాహనాలు

- రోజురోజుకూ పెరుగుతున్న సమస్య
- కిలోమీటర్ల మేర నిలిచిపోతున్న వాహనాలు
- ఆందోళనలో వాహనదారులు

మేడ్చల్‌లో ట్రాఫిక్ హైరానా!


వాహనాల మధ్య ఇరుక్కున్న అంబులెన్స్

మేడ్చల్ టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. కిలోమీటర్ల తరబడి వాహనాలు నిచిచిపోతుండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి పోలీసులు చర్యలు చేపడుతున్నా ప్రయోజనం మాత్రం దక్కడం లేదు. జాతీయ రహదారి వంతెన నిర్మాణ పనులు పట్టణ నడిబొడ్డున జరుగుతుండటంతో రోడ్డుపై నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. రహదారుల శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయం లోపించడంతో ఈ సమస్య రోజుకింత పెరుగుతోంది.

అర్ధరాత్రి వేళలోనూ..

మేడ్చల్ చెక్‌పోస్టు నుంచి పట్టణంలోని ఐటీఐ వరకు వంతెన నిర్మాణపు పనులు ప్రారంభించన నాటి నుంచి నేటి వరకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకోక్కసారి రాత్రి 11 గంటలు దాటిన రోడ్డుపై వాహనాలు నిలిచిపోతున్నాయి. అత్యవసర సేవలందించే అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుని నానా అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారి రోడ్డు ఇరు వైపుల అక్రమణలను తొలగించి రోడ్డు విస్తరించకుండా పనులు చేపడుతుండటంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. అలాగే రోడ్డు దాట డానికి పెద్ద సంఖ్యలో వాహనాలు యూటర్న్‌ల వద్దకు చేరుకోవడంతో ఒక్కసారిగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. ప్రస్తుతం వివేకానంద చౌరస్తా యూటర్న్‌ను మూసేసి అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్తగా యూటర్న్ ప్రారంభించారు. దీంతో ఈ యూటర్న్ ద్వారా రోడ్డు దాటడానికి వాహనాలు పెద్ద సంఖ్యలో బారులు తీరుతున్నాయి.

పెరిగిన ప్రమాదాలు

వాహనాలు కిక్కిరిస్తుండటంతో ఇటీవల ప్రమాదాల సంఖ్య సైతం పెరుగుతోంది. పెద్ద వాహనాల మధ్య నుంచి ముందుకు వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. మరి కొందరు తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

దళిత వర్గాలకు న్యాయం అందించాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను మానవీయకోణంలో ఆలోచించి నిష్పక్షపాతంగా చట్టపరమైన న్యాయం అందించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం, అట్రాసిటీ నివారణ చట్టాలను కచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కేసులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేసులు పెట్టిన వారిపై వచ్చే ఒత్తిళ్లను దృష్టిలో పెట్టుకుని అధికారులు అండగా నిలవాలన్నారు. సమావేశంలో కలెక్టర్ గౌతమ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు, జిల్లా సంక్షేమాధికారి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో నకిలీ నోట్ల కలకలం.!

- రూ.500 నోట్లు నకిలీవిగా గుర్తింపు.. పోలీసులకు ఫిర్యాదు

పరిగి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో రూ.500 నకిలీ నోట్ల చెలామణి కలకలం రేపింది. శాంతినగర్ కాలనీకి చెందిన సగుణమ్మకు తన బ్యాంకు ఖాతాలో పంట రుణం డబ్బులు పడ్డాయి. కాగా, ఈ నెల 24న తన ఇంటి దగ్గరలోని సీఎస్‌పీ కేంద్రానికి వెళ్లి రూ.30 వేలు డ్రా చేసి తీసుకుంది. ఆ డబ్బులను శుక్రవారం ఎస్‌హెచ్‌జీ సంఘానికి చెల్లిస్తుండగా 60నోట్లు(రూ.30వేలు) నకిలీవిగా గుర్తించారు. ఎక్కడ తెచ్చావో, వారికే ఇవ్వమని వారు సూచించడంతో సుగుణమ్మ సీఎస్‌పీ నిర్వాహకుడి దగ్గరకు వెళ్లి నిలదీసింది. కాగా, తాను ఆ నోట్లు ఇవ్వలేదని చెప్పడంతో ఆందోళన చెందిన ఆమె పరిగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


నకిలీ రూ.500 నోట్లు



ఆ జీపీలను నవాబుపేటలో విలీనం చేయాలి

చౌడాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన 12 గ్రామ పంచాయతీలు, 7 రెవెన్యూ గ్రామాలను తిరిగి మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలో విలీనం చేయాలని ఎంపీడీవోకు చౌడాపూర్ మండలంలోని మరికల్‌కు చెందిన నర్సిములు తదితరులు శుక్రవారం వినతి పత్రం అందించారు. జీపీలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణతో విలీనం చేయడం జరిగిందని, అందుకు విరుద్ధంగా వికారాబాద్ జిల్లాలో విలీనం చేయడం చేయడం సరైంది కాదని అన్నారు.

సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం


పాపన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీ, జైపాల్‌యాదవ్, తదితరులు

ఆమనగల్లు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాన్న గౌడ్ పోరాట పటిమ, సేవ నిరతి అందరికీ స్ఫూర్తిదాయకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చల్లా వంశీచంద్‌రెడ్డి. జైపాల్‌యాదవ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కాటమయ్య గుట్టపై గౌడ సంక్షేమ సంఘం, శ్రీ కంఠ మహేశ్వరస్వామి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీ చంద్‌రెడ్డి, జైపాల్‌యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గౌడ సంఘం నాయకులు, వివిధ పార్టీల నేతలు, స్థానికులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే కసిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమనగల్లులో పాపన్న విగ్రహం ఏర్పాటుచేసిన గౌడ సంఘం నాయకులను ఆయన అభినందించారు. టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎస్సీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు ఆయిల్ వెంకన్నగౌడ్, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్‌గౌడ్, బీసీ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ గీత నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఆలయ చైర్మన్ అల్లాజీ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘం నేతలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షురాలి ఎన్నికలో కుట్ర


పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న బీజేపీ నాయకులు

కేశంపేట, జనవరి 31(ఆంధ్రజ్యోతి): బీజేపీ కేశంపేట మండల అధ్యక్షురాలి ఎన్నిక కుట్రపూరితంగా జరిపారని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కుమ్మరి మహేష్ ఆరోపించారు. శుక్రవారం కేశంపేట మండల బీజేపీ నాయకులతో కలిసి స్థానిక బీఎస్‌వై గార్డెన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్రియాశీల సభ్యులు, బూత్ అధ్యక్షుల అభిప్రాయం మేరకే మండలాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహిస్తారని తెలిపారు. మండలంలో నిర్వహించిన అభిప్రాయ సేకరణలో 80శాతం ఓట్లు తనకు వచ్చాయని మహేష్ తెలిపారు. పార్టీ మండలాధ్యక్షురాలిగా ప్రకటించిన రొల్లు రాధికకు పార్టీలో క్రియాశీల సభ్యత్వం లేదని నామినేషన్ తిరస్కరించారని తెలిపారు. అలాంటి వ్యక్తికి ఎలా అధ్యక్షురాలి పదవి ఇస్తారని ప్రశ్నించారు. కొందరు పార్టీని భ్రష్టుపట్టించేందుకే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.









సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల సేకరణ


సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

కొడంగల్ రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాటిమీదిపల్లి గ్రామ శివారులోని సర్వేనంబర్ 151లో గల ప్రభుత్వ భూమిలో సోలార్ పవర్ ప్లాంటు నిర్మాణానికి 4 ఎకరాల భూమిని సర్వేచేసి గుర్తించారు. శుక్రవారం తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ అధికారులు పాటిమీదిపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో సర్వే నిర్వహించి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఇ ప్రవీణ్, ఆర్ఐ రాఘవేందర్, ఏపీఎం వెంకన్న, సర్వేయర్ మహేష్, కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్తులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ మహేందర్‌రెడ్డి

మోమిన్‌పేట్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ ముందు నుంచి బీసీ హాస్టల్, కప్పలకుంట, నూర్ మస్జీద్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు 28 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో మోమిన్‌పేట్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాజ్‌పటేల్, మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోసిన్, సోమారపు రవి, వెంకట్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.





కిష్టాపూర్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ ఫీడర్ ప్రారంభం


ఫీడర్‌ను ప్రారంభిస్తున్న డీఈ జాన్

మేడ్చల్ టౌన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణ కిష్టాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో కేఎల్ఆర్ వెంచర్ ప్రాంతానికి చెందిన 11 కేవీ ఫీడర్‌ను విద్యుత్ శాఖ డీఈ జాన్ శుక్రవారం ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయటానికి ఈ ఫీడర్ ఎంతగానో దోహద పడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు రాజ మల్లేష్, అరుణ, ఏఈ రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మా గ్రామాలను 'ఎంపీటీసీ-2' పరిధిలో కలపొద్దు

● న్యాలట, సింగప్పగూడ, ఎన్కేపల్లి వాసుల వినతి


ఎంపీడీవో హిమబిందుకు వినతి పత్రం ఇస్తున్న ఆలూర్ గ్రామస్తులు

చేవెళ్ల, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఆలూర్ ఎంపీటీసీ-2 పరిధిలో మండలంలోని న్యాలట, సింగప్పగూడ గ్రామాలను కలపకూడదని ఆలూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్, యువ నాయకుడు తోట చంద్రశేఖర్‌తో పాటు పలువురు గ్రామస్తులు కోరారు. ఈమేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఎంపీటీసీ డ్రాఫ్ట్ నోటిఫికేషన్లపై వివిధ పార్టీల నాయకులు శుక్రవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హిమబిందుకు ఫిర్యాదు చేశారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ ఎంపీటీసీ-2 పరిధిలో న్యాలట, సింగప్పగూడ గ్రామాలను కలపకూడదని పేర్కొన్నారు. అలాగే ఎన్కేపల్లి ఎంపీటీసీ పరిధిలో గొల్లపల్లి గ్రామాన్ని కలపవద్దని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఫిర్యాదు చేశారు. ఆలూర్-2, ఎన్కేపల్లి గ్రామాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై పరిశీలిస్తామని ఎంపీడీవో హిమబిందు తెలిపారు.





150 ఏళ్ల సంబురం

(3వ పేజీ తరువాయి)

అభివృద్ధికి ప్రతిపాదనలను సిద్ధం చేయించానని తెలిపారు.

ఉర్దూ మీడియంలో ప్రారంభమై..

అన్ని హంగులతో పాఠశాలకు నూతన భవనం, గ్రంథాలయం, పంచాయతీ భవన నిర్మాణాలకు రూ.16 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో రూ.10 కోట్లతో పాఠశాల అభివృద్ధి, రూ.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ. కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మైనార్టీ భవనాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్య కోసం చేస్తుంది ఖర్చు కాదు.. పెట్టుబడి అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడానికి మొగిలిగిద్దకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే మొగిలిగిద్ద గ్రామంలో పోలీస్ స్టేషన్, పోస్టాఫీసు, పాఠశాల ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ తొలి సీఎం చదువుకున్న పాఠశాలకు తాను ఓ సీఎంగా రావడం సంతోషంగా ఉందన్నారు. 1873లో ఉర్దూ మీడియంతో ప్రారంభమైన ఈ పాఠశాల మేధా సంపత్తిని అందించేందుకు ఇంకా కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, బీష్వ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల వద్ద పోలీసుల బందోబస్తు


పేపర్ కట్టింగ్స్‌ను పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

చారిత్రాత్మకమైన పాఠశాల : కోదండరాం



తెలంగాణ రాష్ట్రంలోనే 150 సంవత్సరాల చరిత్ర గల ప్రభుత్వ పాఠశాల మరెక్కడ లేదని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఈ పాఠశాలకు అధునాతన వసతులతో నూతన భవనాన్ని నిర్మించడం శుభపరిణామన్నారు. మేధావులను అందిస్తూ, సీఎంలను రప్పించిన పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, చదువుతున్న విద్యార్థులు అదృష్టవంతులని అన్నారు. పాఠశాల పూర్వ వైభవాన్ని కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడి రావడం సంతోషకరమన్నారు.

సీఎం రావడం చారిత్రాత్మకం : ప్రొఫెసర్ హరగోపాల్



మొగిలిగిద్ద పాఠశాల వార్షికోత్సవానికి సీఎం రావడం చారిత్రాత్మకమని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. ఇక్కడ పేద విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని, వారిని చూసి పాఠశాలకు ఏం చేయాలో ఆలోచించాలని సీఎంకు సూచించారు. రికార్డు ఉన్న ఈ స్కూల్‌కు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని హంగులతో పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించబోతుండడం, ప్రభుత్వ పాఠశాలల విద్య బలోపేతానికి నాంది పలుకుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాబన్న బాగున్నావా..

కొత్తూర్ జనవరి 31:(ఆంధ్రజ్యోతి) బాబన్న బాగున్నావా... అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలింగనం చేసుకున్నాడు. మొగిలిగిద్ద పాఠశాల 150వసంతాల వేడుకలకు పూర్వ విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. పూర్వ విద్యార్థి, బీజేపీ రాష్ట్ర నాయకుడు అయిన అందె బాబయ్య కూడా ఈ వేడుకలకు విచ్చేశారు. పూర్వపు విద్యార్థులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం రేవంత్‌రెడ్డికి పరిచయం చేశాడు. అందె బాబయ్యను ఎమ్మెల్యే పరిచయం చేస్తుండగా, తనకు బాబన్న ఎందుకు తెలవదు... గతంలో టీడీపీలో ఇద్దరు కలిసి పని చేశామంటూ.. ఆయనను సీఎం ఆలింగనం చేసుకుని అప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు.


బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబన్నను ఆలింగనం చేసుకున్న సీఎం రేవంత్



150 ఏళ్ల పండగలో కలిశాం

వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మొగిలిగిద్ద పాఠశాల పూర్వ విద్యార్థులు కొందరు వార్షికోత్సవం సందర్భంగా ఒకచోట కలిశారు. ఈ సందర్భంగా వారు ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతో ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయం

వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి


ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సన్మానిస్తున్న ఎస్పీ

వికారాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ ఆరోగ్యంతో ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. సుదీర్ఘకాలంగా పోలీస్‌శాఖలో సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఐలు మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నంలను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం పోలీసులు వారిని బాజా భజంత్రీలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరి అన్నారు. విధుల పట్ల అంకిత భావంతో ఉండి వారి పూర్తి సర్వీసు కాలంలో ఎలాంటి రీమార్క్ లేకుండా ఉండటం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులు పోలీసు కుటుంబంలో ఒక భాగమేనని, ఏ అవసరమున్నా నేరుగా సంప్రదించవచ్చన్నారు. సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి ప్రజాసేవకు అంకితమైన వారికి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబసభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ తరఫున అన్ని బెనిఫిట్స్‌ను అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో జ్యోతిర్మని, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ డీవీపీ రాజు, వీసీఆర్ ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం


మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల దశాబ్దాల సొంతింటి కలను సాకారం చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.5లక్షలతో నిర్మించే ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి శుక్రవారం మార్కెట్ చైరపర్సన్ గీతా నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎస్సీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, మాజీ ఎంపీపీ అనితవిజయ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపీడీవో మాధురి, తహసీల్దార్ లలిత, ఏపీవో మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లి రాములు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మానయ్య, నాయకులు వస్పుల శ్రీకాంత్, ఫరీద్, నాజర్, శ్రీశైలం, నరేశ్ నాయక్, కాలే మల్లయ్య, పర్వతాలు, బాబా, గాజుల శ్రీను, అభివన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అలుపెరుగని పోరాటం


నూతన కమిటీతో నాయకులు

షాబాద్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకూ పోరు ఆగదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మద్దిలేటి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్‌రావు మాదిగ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారంలో ఎమ్మార్పీఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగలను చైతన్య చేసే కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేదాకా తమ పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామీణ రోడ్లను బాగు చేయడంలో ప్రభుత్వం విఫలం


పాడైన రోడ్డును చూపిస్తున్న సీపీఐ నాయకులు

మొయినాబాద్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నియోజకవర్గంలోని రోడ్లను బాగు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి తెలిపారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలంలో పాడైన రోడ్లను నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి తదితర మండలాల్లోని అన్ని గ్రామాల్లోకి వెళ్లే రోడ్లన్నీ గుంతలమయం కావడంతో ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఎమ్మెల్యే యాదయ్య, సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామీణ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే సీపీఐ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు వడ్ల రాములు, పాండుగౌడ్, కృష్ణయ్య, హరి, కె. జంగయ్య, ఉప్పరి రమేశ్, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మా భూములు మాకు ఇప్పించండి

వికారాబాద్/పూడూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తమ భూములను ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని, దానిని అడ్డుకోవాలని కోరుతూ కొందరు రైతులు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఎన్కెపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న ఓ నిర్మాణ సంస్థ పెద్ద ఎత్తున వెంచర్ చేసింది. కొంత మంది రైతులు వారి భూములను ఆ సంస్థకు విక్రయించగా, పొలాల చుట్టూ కంచె వేశారు. అయితే సంస్థకు చెందిన పలువురు సర్వేనెంబర్ 115లో ఉన్న పట్టా కలిగి ఉన్న రైతులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని రైతులు ఫిర్యాదు చేశారు. రైతుల భూములను జేసీబీలతో రాత్రికి రాత్రి పనులు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల భూములు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తూ శివసాగర్ ప్రాజెక్టుకు వెళ్లే వాటర్ నాలాలను సైతం కబ్జా చేసిందని, శివసాగర్‌కు నీటిని అత్యధికంగా ఈ నాలా ద్వారానే నీరు పారుతుందని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

యాలాల, జనవరి 31, (ఆంధ్రజ్యోతి): అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు అన్నారు. యాలాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎంగా ఉంటూ, యాలాల, బషీరాబాద్ ఎంఈవోగా విధులు నిర్వహించిన సుధాకర్‌రెడ్డి గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం తాండూరు-కొడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఈవో గా సుధాకర్‌రెడ్డి రెండు మండలాలకు తగిన న్యాయం చేశారన్నారు. దాదాపు 41సంవత్సరాల పాటు తన ఉపాధ్యాయ వృత్తిలో ఎలాంటి మచ్చలేకుండా సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీయకుండా ఎంఈవోగా సుధాకర్‌రెడ్డి విధులు నిర్వహించారని చెప్పారు. అనంతరం ఎంఈవో సుధాకర్‌రెడ్డి దంపతలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, పురుషోత్తంరావు, శ్రీనివాస్, అజయ్ ప్రసాద్, వెంకట్‌రాంరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అగ్గనూరు జడ్పీహెచ్‌ఎస్, యాలాల జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో శుక్రవారం అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. దేవనూరు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్టేజీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, పురుషోత్తంరావు, శ్రీనివాస్, బాబా పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన యాలాల ఎంఈవో సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తదితరులు

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

తాండూరు రూరల్: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అంతారం గ్రామ శివారులో రూర్బన్ పథకం కింద రూ.2కోట్లతో నిర్మాణం చేపట్టిన ఇండోర్ స్టేడియంను ఆయన శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్నె నాగప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, మల్లేశం, శరణబసప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, రాజ్‌కుమార్, హరీశ్వర్‌రెడి పాల్గొన్నారు. అంతకుముందు తాండూరు మండలానికి చెందిన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

బాడీ బిల్డర్‌కు సన్మానం


బాడీ బిల్డర్ భిక్షపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్ రూరల్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): నగరంలో ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో నాలుగో స్థానంలో నిలిచిన బిల్డర్ షైలారం భిక్షపతిని శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శాలువా కప్పి సత్కరించారు. గురువారం జరిగిన ఏసీ క్లాసిక్ బిగ్గెస్ట్ ఫిటెనెస్ ఎక్స్‌పో-2025 ఓపెన్ క్యాటగిరీలో 49 సంవత్సరాల వయస్సున్న భిక్షపతి పాల్గొని నాలుగో స్థానం నిలవడం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. యవత తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. భిక్షపతిని యువత అదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్థానిక నేతలు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన అనంత వెంకటయ్యకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పీటీసీ నీరటి రాజు, మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి అశోక్, గుండాల లావణ్య, విశ్వనాథం, యువ నాయకులు రక్షిత్‌గౌడ్, నీరటి నర్సింహ, వికాస్‌గౌడ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

మహేశ్వరం, జనవరి 31(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ.. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన జి.హరికృష్ణకు శుక్రవారం మహేశ్వరంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరవేయడంలో కార్యకర్తలు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి మహేశ్వరం నియోజకవర్గాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ఉందని, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్ నాయకులు నానా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడంలో కీలక కార్యకర్తలే తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ బాధ్యతలు తీసుకున్న హరికృష్ణ మాట్లాడుతూ కేఎల్లార్, దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్‌లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. అనంతరం మహేశ్వరంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు భవన నిర్మాణ పనులను కేఎల్లార్ పరిశీలించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహ, ఇస్రాయేలు, లాజర్, ఎన్.రాజునాయక్, ప్రవీణ్, భాస్కర్‌గౌడ్, బాల్‌రాజ్, వి. నారాయణ, ఐ.వెంకటేష్‌గౌడ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లను దూషించినా, బెదిరించినా నేరం

ఘట్‌కేసర్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్లను దూషించినా, బెదించించినా, కొట్టినా, అది భారత శిక్షాస్మృతి ప్రకారం నేరమని రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఘట్‌కేసర్ మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహారావు మాట్లాడుతూ.. 60 సంవత్సరాలు నిండిన వారందరూ సీనియర్ సిటిజన్లేనని గుర్తుచేశారు. సీనియర్ సిటిజన్స్ పోషణ చట్టాన్ని అమలులోని తీసుకురావాలని ప్రభుత్వాలకు అనేక పర్యాయాలు విన్నవించడంతో 2016లో చట్టంను అమలు చేస్తూ జీవో తీసుకువచ్చినట్లు తెలిపారు. దీంతో పట్టణాలు, గ్రామాలలోనూ చైతన్యం వచ్చి తమ పిల్లలు తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఫిర్యాదులు చేస్తున్నట్లు వివరించారు. వయోధికుల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సెక్షన్20 ప్రకారం ప్రభుత్వాలదే అన్నారు. చట్టాలున్నాప్పటికి అక్కడక్కడ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదులు చేస్తే అవి సివిల్ కేసులు కావని అవి స్పెషల్ కేసుల పరిధిలోకి వస్తాయన్నారు. ఆరునెలల కిందట ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వస్తే సివిల్ కేసు అని, ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరిస్తే తన జోక్యంతో సమస్య పరిష్కారమైనట్లు గుర్తుచేశారు. వయోధికుల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుదాకర్‌రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉరెల్లి వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని, సోమయ్య, నరేందర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్సింహారావు

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించండి

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రొ.హరగోపాల్ విజ్ఞప్తి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): సముద్ర మట్టానికి 648 అడుగుల ఎత్తులో ఉన్న.. షాద్‌నగర్ ప్రాంతానికి సాగునీరందించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాలని పాలమూరు అధ్యాయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. హరగోపాల్ సీఎం రేవంత్‌రెడ్డికి లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని ఇచ్చారు. మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవానికి హాజరైన సీఎం పాఠశాలలో కార్యక్రమాన్ని ముగించుకుని బహిరంగ సభవేదికకు వెళ్తుండగా సాగునీటి సమస్యలను వివరించి, వినతి పత్రం ఇచ్చినట్లు హరగోపాల్ తెలిపారు. అంతకు ముందు పాలమూరు అధ్యాయన వేదిక నాయకులైన ఎం.రాఘవచారి, ఎ. తిమ్మప్ప, కె.రవీంద్రనాథ్, రాజేంద్రబాబు, కేసీ వెంకటేశ్వర్లు తదితరులతో హరగోపాల్ సమావేశమై సమస్యలపై చర్చించారు. ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులు లేని షాద్‌నగర్‌కు ఏకైక మార్గం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించడమేనని అన్నారు. ఈ పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని కోరారు. జూరాల ఎగువ నుంచి భీమా-1, కోయిల్‌సాగర్ లిఫ్టలతో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి మహబూబ్‌నగర్, చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గాలకు సాగునీరు అందించాలని కోరారు. రెండోది ప్రస్తుతం శ్రీశైలం నుంచి చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు తూర్పు రంగారెడ్డి జిల్లా భూములకు సాగునీరు ఇవ్వాలని కోరారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి డిండి లిఫ్ట్ పథకం పేరుతో నీటిని నల్గొండకు తరలించే జీవోను రద్దుచేసి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు న్యాయం చేయాలని కోరారు.


మొగిలిగిద్ద సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

సీఎంకు బీజేపీ నాయకుల వినతి

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి షాద్‌నగర్ నియోజకవర్గానికి సాగునీటిని అందించి, రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమం ముగించుకుని వెళ్తున్న సీఎంను బీజేపీ నాయకులు అందె బాబయ్య, వెంకటేష్‌గుప్తా, ప్రశాంత్ కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. సీఎం సైతం అందె బాబయ్యను బాబన్న అంటూ కౌగిలించుకుని అప్యాయతతో పలకరించారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గంలోని రోడ్లు, ఆలయాల అభివృద్ధికి నిధులివ్వాలని కోరారు.

కిలేడీ

వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్


అమూల్య

పరిగి,జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్‌లలో మహిళలనే టార్గెట్ చేసి వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితురాలి నుంచి 11 తులాల 8 గ్రాముల బంగారం, రూ.80వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పరిగి డీఎస్పీ ఎన్.శ్రీనివాస్ శుక్రవారం పరిగిలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన పసుపులేటి అమూల్య(25), నగరంలోని జిల్లేలగూడలో నివాసం ఉంటోంది. అమూల్యకు ఆసిఫ్‌నగర్‌కు చెందిన ఎండీ ఇక్బాల్‌తో పరిచయం ఏర్పడింది. వీరు దొంగతనాలనే వృత్తిగా మార్చుకున్నారు. ఇక్బాల్ అనే వ్యక్తి ముఠా నాయకుడిగా చెలామణి అవుతూ అమూల్యకు ఎక్కడ దొంగతనాలు చేయాలో ఫోన్‌ద్వారా గైడ్ చేస్తుంటాడు. ఇక్బాల్ సూచనతో అమూల్య జిల్లాలోని పరిగి, వికారాబాద్ బస్టాండ్‌లలో ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తెలిందని డీఎస్పీ తెలిపారు. పరిగి ఆర్టీసీ బస్టాండ్‌లో 2025 జనవరి 11న మహిళ బస్సు ఎక్కుతుండగా రెండు తులాల చైన్, 4వ తేదీన మరో మహిళ దగ్గర తులం బంగారం చైన్‌ను అపహరించింది. 2024 ఆగస్టు 23 పరిగి బస్టాండ్‌లో ఓ మహిళ దగ్గర 6 తులాల 8 గ్రాముల బంగారం చోరీ చేసింది. 2024 జూన్ ఐదు వికారాబాద్ బస్టాండ్‌లో మహిళ రెండు తులాలు, డిసెంబర్ 27న ఓ మహిళ దగ్గర రూ.1.60 లక్షల నగదును దొంగతనం చేసింది. నిందితురాలు భువనగిరిలో అనుమానస్పదంగా తిరుగుతుంటే అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలు చేసినట్లు ఒప్పుకుందని తెలిపారు. నిందితురాలి నుంచి 11తులాల 8 గ్రాముల బంగారం, రూ.80వేల నగదు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సూత్రదారి ఇక్బాల్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఇక్బాల్ ఇతర రాష్ట్రాల్లోని ముఠాలతో కలిసి దొంగతనాలు చేస్తుంటాడని తెలిపారు. నిందితురాలు అమూల్యను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును సీసీఎస్ సీఐలు బలవంతయ్య, అన్వర్‌పాషలు ఛేదించారు. పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సంతోష్‌లు పాల్గొన్నారు.

వైభవంగా ఊరడమ్మ జాతర



బోనాలతో మహిళలు

పెద్దేముల్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): తింస న్‌పల్లిలో ఊరడమ్మ జాతరను శుక్రవారం వైభ వంగా నిర్వహించారు. తింసన్‌పల్లిలో శుక్ర వారం ఊరడమ్మ జాతరను పురస్కరించుకుని మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు ఆక ట్టుకున్నాయి.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

కొడంగల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వెనక బడిన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల అభి వృద్ధిపై దృష్టి సారించాలని కోరినట్లు మాజీ స ర్పంచ్ సంజీవరెడ్డి, ఆనంద్‌రెడ్డి, సత్యపాల్, గో పాల్‌రెడ్డి తదితరులు తెలిపారు. హైదరాబాద్ లో సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం వారు మ ర్యాదపూర్వకంగా కలిశారు. కొడంగల్ మండ లంలోని పెద్దనందిగామ, రుద్రారం తదితర గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్య వస్థ తదితర వాటి కోసం నిధుల మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

త్వరలోనే రైతులందరికీ 'భరోసా'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే అన్ని గ్రామాల రైతులకు రైతు భరోసా డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని, ఎలాంటి ఆందోళన చెందొ ద్దని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఉదాహరణగా మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి పథకాలు అమలు చేశామని చెప్పారు. త్వరలో అన్ని గ్రామాలకు పథకాలు అందుతా యని తెలిపారు. ఇచ్చిన హామీలను విడ తల వారీగా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జడ్పీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగు లయ్య, భరత్‌కుమార్, గోపాల్‌నాయక్, జంగయ్య, వెంకట య్యగౌడ్, ఆనందం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌రెడ్డి, బీఎస్.ఆంజనేయులు, మొగులయ్య, భరత్‌కుమార్, గోపా ల్‌నాయక్, జంగయ్య పాల్గొన్నారు.

శివ నామస్మరణతో మారుమోగిన టేకులపల్లి



టేకులపల్లిలో ఘటాభిషేకం నిర్వహిస్తున్న శివస్వాములు

మోమిన్‌పేట్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలం లోని టేకులపల్లి గ్రామం శుక్రవారం శివనామస్మరణతో మారుమోగింది. 108కలశాలతో మహాపట్టాభిషేకం, మహా పూజ ఘనంగా నిర్వహించారు. శివస్వాములు దుర్గమాత ఆలయం నుంచి పురవీధుల మీదుగా 108కలశాలతో ఊరేగింపుగా గొల్ల బీర్ల డోలు వాయిద్యాలతో, డీజే సౌండ్ లతో హరిహర మహాదేవ అంటూ శివనామస్మరణతో మారుమోగించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో శివస్వా ములు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో శివలింగానికి అభిషేకం చేశారు. శ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో కలశాలతో పాటు మహా అగ్ని గుండాలు ఏర్పాటు చేసి శివస్వాములు ఘటాభిషేకం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలు నవాబు పేట, కొండాపూర్, సదాశివపేట్, మర్పల్లి, బంటారం, కోట్ పల్లి, శంకర్‌పల్లి, సంగారెడ్డి మండలాల నుంచి శివస్వా ములు పాల్గొన్నారు. టేకులపల్లికి చెందిన మోమిన్‌పేట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు కరణం దిలీప్‌కుమార్, గురుప దప్ప, మల్లేశం, శివారెడ్డి, శ్రీధర్‌గౌడ్, పాండు, ప్రసాద్, కృష్ణ, వెంకట్, మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు

పరిగి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పరిగి మండల పరిషత్‌లో పరిధిలోని ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు, చెర్పులు జరిగాయి. మండలంలోని ఐదు గ్రామపంచా యతీలు మున్సిపాలిటీలో విలీనమైన సంగతి తెలిసిందే. గతంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 11కు తగ్గాయి. బర్కత్‌పల్లి ఎంపీటీసీ స్థానం పరిధిలోని బర్క త్‌పల్లి, లక్నాపూర్, చిగురాల్‌పల్లి ఉన్నాయి. మాదారం ఎంపీటీసీ పరిధిలోని మాదారం, పేటమాదారం, బసిరె డ్డిపల్లి, రంగాపూర్ ఉన్నాయి. మిట్టకోడూరు స్థానానికి మిట్టకోడూరు, గోవిందాపూర్, చిట్యాల్ స్థానానికి చిట్యాల్, తొండపల్లి, యాభాజీగూడ, గడిసింగాపూర్ స్థానానికి గడిసింగాపూర్, హిర్యానాయక్‌తండా, ఇబ్రా హింపూర్, మల్కాయపేట్‌తండా, రూప్‌సింగ్‌తండా ఉన్నాయి. కాళ్ళాపూర్ స్థానానికి ఖుదావంద్‌పూర్, కాళ్ళా పూర్, జాఫర్‌పల్లి, రూప్‌ఖాన్‌పేట్ గ్రామం ఒక ఎంపి టీసీ స్థానం, రాపోల్ స్థానానికి రాపోల్, పొల్కంపల్లి, నర్సయాగూడ, సయ్యద్‌పల్లి స్థానానికి సయ్యద్‌పల్లి, రావులపల్లి, నారాయణపూర్ స్థానానికి రాఘవాపూర్, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి ఉన్నాయి. రంగంపల్లి స్థానానికి రంగంపల్లి, సోండేపూర్‌తండా, సాలిప్పలిబాట తండాలు ఉంటాయి. అభ్యంతరాల తర్వాత తుది జాబి తాను సోమవారం ప్రకటిస్తామని ఎంపీడీవో ఎంఏ కరీం తెలిపారు.

కులకచర్లలో 12 ఎంపీటీసీలు స్థానాలు

కులకచర్ల: కులకచర్ల మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలను గుర్తించారు. మండల పరిధిలో నుంచి కొన్ని ఎంపీటీసీ స్థానాలు కొత్తగా ఏర్పడిన చౌడాపూర్ మండ లంలో నాలుగు ఎంపీటీసీలు విలీనమయ్యాయి. మండ లానికి సంబంధించి ఎంపీడీవో రామకృష్ణ ముసాయి దాను విడుదల చేశారు. అభ్యంతరాల తర్వాత తుది జాబితాను ఈ నెల 3న విడుదల చేస్తామని తెలిపారు. ఎంపీటీసీల వారీగా వివరాలు కుసుమ సముద్రం పరి ధిలో చెరువు ముందలి తండా(కే), గోరిగడ్డ తండా, అంతారం పరిధిలో చెరువు ముందలి తండా(ఏ), బండ వెల్కిచర్ల, ఘనపూర్ పరిధిలో బొంరెడ్డిపల్లి ఉన్నాయి. ఇప్పాయిపల్లి పరిధిలో రాంపూర్, కులకచర్ల, కామునిపల్లి పరిధిలో చాపలగూడెం, ఎత్తుకాల్వ తండా, పీరంపల్లి ఉన్నాయి. ముజాహిద్‌పూర్ పరిధిలో రాంరెడ్డిపల్లి, పటేల్ చెరువు తండా పరిధజలో దాస్యనాయక్ తండా, బోట్యానాయక్ తండా, అల్లాపూర్, పుట్టపహాడ్ పరిధిలో అనంతసాగర్ ఉన్నాయి. తిరుమలాపూర్ పరిధిలో బంమీదితండా, లాల్‌సింగ్ తండా, సాల్విడ్ పరిధిలో దీప్లనాయక్ తండా, చెల్లాపూర్, రాంనగర్, ఎర్రగోవింద్ తండా, హన్మనాయక్ తండా ఉన్నాయి.

దుద్యాల మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలు

దుద్యాల: నూతనంగా ఏర్పడిన దుద్యాల మండ లంలో ఎంపీటీసీ స్థానాలను సర్దుబాటు చేసి 7 ఎంపీ టీసీ స్థానాలను ఎంపిక చేశారు. ఈ మేరకు ముసా యిదా ఫారం-2ను మండల పరిషత్ కార్యాలయంలో అతికించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే పరిశీ లించి ఈ నెల 3న తుది ముసాయిదాను విడుదల చేస్తామని తెలిపారు. చిలుముల్‌మైలారం, కుదురుమళ్ల, దుద్యాల-1, దుద్యాల-2, హకీంపేట్, లగచర్ల, పోలెపల్లి ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయబడ్డాయి. చిలుముల్ మైలారం, ఎంపీటీసీ పరిధిల చిలుముల్‌మైలారం, చెట్టు పల్లితండా, నాజ్‌ఖాన్‌పల్లి, ఎక్క చెరువు తండా, సత్తార్ కుంట తండా, కుదురుమళ్ల ఎంపీటీసీ పరిధిలో కుదురు మళ్ల, సంగాయిపల్లి గ్రామాలు, దుద్యాల-1 ఎంపీటీసీ పరిధిలో దుద్యాల, దుద్యాల-2 ఎంపీటీసీ పరిధిలోకి దుద్యాల-2, అల్లిఖాన్‌పల్లి, ఆలేడ్ గ్రామాలు హకీంపేట్, ఎంపీటీసీ పరిధిలో పోలెపల్లి, లగచర్ల ఎంపీటీసీ పరిధి లోకి లగచర్ల, గౌరారం, హంసన్‌పల్లి, సంట్రకుంట తండా, సాగారం తండాలు ఉన్నాయి.

చౌడాపూర్ మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలు

చౌడాపూర్: చౌడాపూర్ మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలను గుర్తించారు. మండలంలో నుంచి కొన్ని ఎంపీటీసీ స్థానాలు కొత్తగా నవాబుపేట మండలంలో నాలుగు ఎంపీటీసీలు కలిశాయి. చౌడాపూర్ మండలా నికి సంబంధించి కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ శుక్ర వారం ముసాయిదాను విడుదల చేశారు. అభ్యంతరాల తర్వాత తుది జాబితాను ఈనెల 3న విడుదల చేస్తా మని ఆయన తెలిపారు. చౌడాపూర్ పరిధిలో ఈర్లవాగు తండా, విఠలాపూర్, బజ్యానాయక్ తండా, గోగ్యానాయక్ తండా, వాల్యానాయక్ తండా, లింగంపల్లి, వాల్యానాయక్ తండా, బొర్రహేమ్యతండా, అడవి వెంకటాపూర్, మక్త వెంకటాపూర్, మందిపాల్, వీరాపూర్, మల్కాపూర్, బంగారంపల్లి, అగ్రహారం, కిష్టంపల్లి, మరికల్, కన్మన్ కాల్వ, చాకల్‌పల్లి, చిన్నమేగ్య తండా నీర్‌సాబ్ తండా, కొత్తపల్లి, కొత్తపల్లి తండా, పర్సంపల్లి, లింగనప్పపల్లి ఉన్నాయి.

మార్కండేయ జయంతి నిర్వహించాలి

వికారాబాద్, జనవరి 31 (ఆంధ్ర జ్యోతి): శ్రీ భక్త మార్కండేయ మహ ర్షి జయంతి సందర్భంగా శనివారం ప్రతి గ్రామంలో పద్మశాలి సంఘం ప క్షాన జరుపుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధమైన వి కారాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అ ధ్యక్షులు ఊట్ల నరేందర్ ఒక ప్రకటన లో తెలిపారు.

మూడుచింతలపల్లి ఎంపీడీవో ఉద్యోగ విరమణ



ఎంపీడీవో వత్సలాదేవిరామారావులను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు

మూడుచింతలపల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా మూడుచింతలపల్లి మండల అభి వృద్ధి అధికారిగా విధులు నిర్వ హించిన ఎంపీడీవో వత్సలాదేవి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా మూడుచింతలపల్లి గ్రామ పంచా యితీలో పదవీ విరమణ మహో త్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో దంపతులు వత్సలాదేవిరామా రావులను వివిధగ్రామాల మాజీ ప్రజాప్ర తినిధులు, పంచాయితీకార్యదర్శులు, అధి కారులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సీఈవో కాంతమ్మ, కడ్తి డిప్యూటీ సీఈవో నీరజ, ఎంపీడీవోలు గ్యామా, మమతాభాయి, గీతారెడ్డి, ఎంపీవోలు మంగతయారు వినూత్నరెడ్డి, సునీత, పంచాయితీ కార్యద ర్శులు మల్లికార్జున్, మోహన్‌సింగ్, రాజే శ్వర్‌రెడ్డి గౌతమి పాల్గొన్నారు.

ఉద్యోగికి సన్మానం

తాండూరు: తాండూరు మున్సిపాలిటీ ఇంజనిరింగ్ విభాగంలో వాటర్ సప్ల యిలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విర మణ పొందిన టి. లక్ష్మప్పను సన్మానిం చారు. మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో శుక్ర వారం లక్ష్మప్పకు పదవీ విరమణ ధృవప త్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈఈ మణిపాల్, ఏఈ ఖాజా హుసెన్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సానిటరి ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జూని యర్ అసిస్టెంట్ సునిత పాల్గొన్నారు.

నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

(3వ పేజీ తరువాయి)

కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకట్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జా ఫర్, నాయకులు సుధాకర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమే శ్‌కుమార్, కిషన్ నాయక్, రాంచందర్ రెడ్డి, మ హిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

హామీలన్నీ కచ్చితంగా అమలు చేస్తాం

ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమ లు చేస్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అ న్నారు. శుక్రవారం వికారాబాద్ మండలంలో రూ. 8.43 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రా రంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇందులో రూ.80 లక్షల వ్యయంతో ధన్నారం-కామారెడ్డిగూ డ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, కామారె డ్డిగూడలో రూ.13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లి లో రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కోటాలగూడెం రూ.40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం రూ.1.95 కోట్లతో పీడబ్ల్యూ డీ రోడ్డు నుండి కోటాలగూడ బీటీ రోడ్డు పనుల కు శంకుస్థాపన, రూ.4.50 కోట్లతో కొత్తగడి నుంచి లాల్‌సింగ్ తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, రూ.35 లక్షలతో చేపట్టి సిద్ధులూరు సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మా ణానికి స్పీకర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమం లో పంచాయతీరాజ్ ఈఈ ఉమేష్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్‌ఉకుమార్, ప్ర త్యేకాధికారులు ప్రసన్నలక్ష్మీ, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం

మేడ్చల్ టౌన్: పదవీకాలం పూర్తి చేసుకున్న గుండ్లపోచంపల్లి మున్సిపా లిటీ మాజీ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీ నివాస్ రెడ్డి దంపతులకు శుక్రవారం నగరంలోని తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ సత్కారం

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్డియా నాయక్‌ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిసెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. నగరంలోని తెలంగాణ భవన్‌లో జరి గిన కార్యక్రమంలో శుక్రవారం పలు వురు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మ న్లను కేటీఆర్ సన్మానించారు.

యువత క్రీడల్లో రాణించాలి

తాండూరు రూరల్, జనవరి 31, (ఆంధ్ర జ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ అన్నారు. కరన్‌కోట్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ వికాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామస్తుల సమక్షంలో మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ ప్రారంభించారు. శుక్ర, శని, ఆది వారం మూడు రోజులపాటు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్ టౌన్: మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సి పల్ కాంగ్రెస్ నాయకుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పాంబండ ఆలయాన్ని దర్శించుకున్న ఉపాధ్యాయులు

కులకచర్ల: బండవెల్కిచర్ల పాంబండ ఆలయాన్ని వికారాబాద్ మండల మహిళా ఉపాధ్యాయులు శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర గురించి అర్చకులఉ పాండు శర్మ వారికి వివరిం చారు. వరలక్ష్మీ, కరుణ, శ్రీలత ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యా యులు విహార యాత్రలో భాగంగా పాంబండ దేవాలయాన్ని దర్శించుకున్నట్లు తెలిపారు.

బషీరాబాద్ విద్యాధికారికి సన్మానం

బషీరాబాద్: మండల విద్యాధికారిగా ఉ ద్యోగ విరమణ పొందిన శేరి సుధాకర్‌రెడ్డిని పీఆర్టీయూ బషీరాబాద్ మండల శాఖ తర ఫున ఆ సంఘ నాయకులు శుక్రవారం గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షులు కె. నర్సింహరెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికాంత్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతి

దోమ: మోత్కూర్ గ్రామానికి చెందిన రి టైర్డ్ ఉపాధ్యాయుడు కొత్తపేట రామస్వామి మృతి చెందారు. గత కొన్ని నెలలుగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవా రం మృతి చెందారు. అంత్యక్రియలు శనివా రం స్వగ్రామం మోత్కూర్‌లో నిర్వహించను న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వికారాబాద్: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెం డర్‌ను జిల్లా విద్యాధికారి బాబుసింగ్ ఆవిష్కరించారు. మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు దేవ్యనాయక్, ప్రధాన కార్యదర్శి నేనావత్ రవికుమార్ నాయక్‌తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాథోడ్, రాజు రాథోడ్ పాల్గొన్నారు.

స్నేహ చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించిన వెంకటయ్య

మేడ్చల్ టౌన్: ఎల్లంపేట గ్రామ పరిధిలోని స్నేహ చారిటేబుల్ ట్రస్ట్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బి.వెంకటయ్య సంద ర్శించారు. ఈ సందర్భంగా చారిటేబుల్ ట్రస్ట్ వారు చేపడుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మతిస్థిమితం లేని అనాథలకు సంస్థ వారు అందజేస్తున్న సేవలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, రాంబాబు, శంకర్, ఆర్డీవో వి.ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ శైలజ పాల్గొన్నారు.

నేడు కేటీఆర్ రాక

కులకచర్ల: మండలంలోని దాస్యనాయక్ తండాకు శని వారం(నేడు) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో తండాలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ, అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

పరిగి: మండలంలోని దాస్యానాయక్‌తండాలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని కేటీఆర్ చేతుల మీదుగా శనివారం(నేడు) ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్‌తోపాటు, మాజీ మంత్రులు పి.సబితాఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కె.మహేశ్‌రెడ్డి,లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు హాజరుకానున్నారు.

కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన

మోమిన్‌పేట్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభల్లో లబ్ధిదారులు కొత్తరేషన్ కార్డుల కోసం అందించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు.

బీసీ సంఘం బషీరాబాద్ మండల మహిళా అధ్యక్షురాలిగా వీరమణి

బషీరాబాద్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మండల బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలుగా కొత్తూరు వీరామణి(గొట్టిగకలాన్) నియమితుల య్యారు.ఈ మేరకు జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజక వర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మధులతశ్రీనివాస్‌చారీ చేతులమీ దుగా ఆమె నియమక పత్రాన్ని శుక్రవారం అందు కున్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

బషీరాబాద్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): పాఠశా లలో మధ్యాహ్న భోజన నాణ్యతగా ఉండాలని బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మండలం లోని మైల్వార్ జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్ర వారం ఆయన సందర్శించారు. ఆయన వెంట కార్యదర్శి నర్సింహగౌడ్ తదితరులున్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

కులకచర్ల, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): యువత స్వశక్తితో ఎదగాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రహ్లాద్‌రావు అన్నారు. కులకచర్లలో మొబైల్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండ స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంక టేశ్, నాయకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

తాండూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్య పెన్షన్ డబ్బులు తీసుకొని ఇంటికి వెళ్తున్న వృద్ధురాలు ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని మృతిచెందింది. పాత తాండూరు రైల్వేగేటు వద్ద శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పాత తాండూరు హమాలి గల్లికి చెందిన వృద్ధురాలు నర్సమ్మ(64) పింఛన్ డబ్బులు డ్రాచేసుకుని ఇంటికి వచ్చేందుకు బయల్దేరింది. రైల్వే గేటు వద్ద నుంచి వస్తుండగా పట్టాలు దాటే క్రమంలో ఓగూడ్స్ రైలు వృద్ధురాలిని ఢీ కొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. వృద్ధురాలికి వినికిడి లోపంతో పాటు కంటి చూపు సక్రమంగా లేదని స్థానికులు తెలిపారు. నర్సమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదంలో ఒకరు..

మేడ్చల్ టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ గుండా కారులో శుక్రవారం తెల్లవారుజామున దుండిగల్ వైపు వెళ్తున్న సంగ మేశ్వర్(21), ఎస్.సుభాష్‌లు లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో కారు తలకిందులైంది. కారు నడుపుతున్న సంగమేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందగా సుభాష్‌కు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

తాండూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి సున్నం శ్రీనివాస్‌రెడ్డి తీర్పును వెలువరించినట్లు ఎస్పీ నారాయణ రెడ్డి వివరించారు. వివరాల్లోకి వెళ్తే.. 2023 సంవత్సరంలో తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారంపేట్‌లో మ్యాతరి శాంత కుమార్ తన భార్యను కొట్టి చంపాడు. దీంతో మృతురాలి అన్న మొంగరగని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అప్పటి తాండూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజేం దర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. ప్రస్తుత తాండూరు ఎస్‌హెచ్ఓ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ చార్జ్‌షిట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న అనంతరం జిల్లా న్యాయాధికారి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం నిందితుడు మ్యాతరి శాంత్‌కుమార్‌కు జీవిత ఖైదు, రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడే విధంగా పని చేసిన పీపీ సుధాకర్‌రెడ్డి, మొదటి ఐవోలు కె.రాజేందర్‌రెడ్డి, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీడీవో సలీంపాషా, బ్రీఫింగ్ ఆఫీసర్లు బి.వీరన్నలను ఎస్పీ అభినందించారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

యాలాల, జనవరి 31, (ఆంధ్రజ్యోతి): మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని యాలాల మండలం పగిడ్యాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిం చారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, సాయిలు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షుడు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సర్పంచ్ బసిరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

పెద్దేముల్: కార్యకర్తలకు, పార్టీ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్ల ప్పుడు అండగా ఉంటుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్‌రోహి త్‌రెడ్డి అన్నారు. ఆడ్కిచర్లకు చెందిన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త చాకలి నర్సింహులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో రూ.2లక్షల బీమా చెక్కును నర్సిం హులు భార్య లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన మారుతీకిరణ్



కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషితో మారుతీకిరణ్

పరిగి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని శుక్రవారం ఢిల్లీలో పరిగి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి బి.మారుతీకిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ, వికారాబాద్ జిల్లాలో సోలా ర్‌పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. అయితే వినతికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మారుతికిరణ్ తెలిపారు.

పార్టీకి దూరంగా బీజేపీ కార్యవర్గ సభ్యుడు

నవాబుపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పులుమామిడికి చెందిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు సోమనేల్ల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమా లకు దూరంగా ఉంటున్నారు. గతంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసిన ఆయన ఇటీవల దూరంగా ఉండటంతో చర్చనీయాంశంగా మారింది. పార్టీ మారుతారనే ప్రచారం జోరుగా కొనసాగుతోంది.

త్వరలో తాత్కాలిక ప్రెస్‌భవన్



తాండూరు మండల జర్నలిస్టులకు సభ్యత్వం కల్పిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసాచారి

తాండూరు రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తాండూరులో త్వరలో తాత్కాలిక ప్రెస్‌భవన్ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి అన్నారు. పట్టణంలోని ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి, క్రమశిక్షణా విభాగం రాష్ట్ర సభ్యులు వెంకటేశం(వాసు) హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తాండూరులో జర్నలిస్టులు చాలా కాలంగా ఎదురు చూస్తున్న ప్రెస్‌భవన్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామన్నారు. తాండూరులో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ప్లాట్ల విషయంపై కూడా చొరవ చూపుతామన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు సభ్యత్వ నమో దును పూర్తి చేయాలని, ఆ తర్వాత కొత్త కమిటీని ఏర్పాటు చేసుకోవా లన్నారు. జర్నలిస్టులు శివానంద్ సింగ్, గోపాల్, ముక్తార్, కృష్ణ, నరేష్, మునీర్, అలీం తదితరులు ఐజేయూ యూనియన్ సభ్యత్వం తీసుకు న్నారు. జర్నలిస్టులందరికీ సభ్యత్వానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్‌రెడ్డి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఇది వరకు ఉన్న సభ్యుల సభ్యత్వ రెన్యూవల్, కొత్త సభ్యుల సభ్యత్వ రుసు మును మొత్తం చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు సంగమేశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, శాంతు, రమేష్, వెంకటేష్, రాంరెడ్డి, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, గౌస్, గయాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక

చౌడాపూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): విఠలాపూర్ గ్రామంలో శు క్రవారం బీఆర్ఎస్ యూత్ గ్రామకమిటీని అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆ ధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. యువజన విభాగం అధ్యక్షుడిగా నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా అనిల్‌కుమార్, జగదీశ్, ప్రధాన కార్యద ర్శిగా సురేశ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా శేఖర్‌ను ఎన్నుకున్నారు.